నమస్తే తెలంగాణ

# భాషా సాహిత్యానికి రామరాజు కృషి ఎనలేనిది

## తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు నిత్యానందరావు



సారస్వత వ్యాసాల సంపుటిని ఆవిష్కరిస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 16: తెలుగు, సంస్కృత భాషా సాహిత్యం, జానపద సంపదకు ఆచార్య బిరుదురాజు రామరాజు చేసిన కృషి చిరస్మరణీయమని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు అన్నారు. సాహిత్య అకాడమీ, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆచార్య బిరుదురాజు రామరాజు శతజయంతి సభ బుధవారం జరిగింది. భాషా నిలయం గౌరవ అధ్యక్షులు టి. ఉదయవర్లు అధ్యక్షతన జరిగిన సభలో బిరుదురాజు రామరాజు సారస్వత వ్యాసముల పుస్తకం, శతజయంతి స్మారక సంచికను వక్తలు ఆవిష్కరించారు. తెలుగు వర్సిటీ వీసీ వెల్దండ నిత్యానందరావు, సాహిత్య అకాడమీ సంచాలకులు సి. మృణాళిని, ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్ పాల్గొని రామరాజు సాహిత్య వ్యక్తిత్వాన్ని తమ ప్రసంగంలో ఆవిష్కరించారు. అనంతరం పాకనాటి జ్యోతి అధ్యక్షతన జరిగిన సదస్సులో రామరాజు సాహితీ యానంపై కంచి విజయలక్ష్మి, రామరాజు సాహిత్యోద్ధారణకు చేసిన కృషిపై సీహెచ్ లక్ష్మణచక్రవర్తి, జానపద వాఙ్మయోద్ధారణపై కె.పద్మావతి ప్రసంగించారు. తెలుగు వర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో తెలుగు సాహిత్య వైతాళికులు రామరాజు అనే అంశంపై సంగిశెట్టి శ్రీనివాస్, ఆధ్యాత్మిక సాహిత్యంపై సాగి కమలాకరశర్మ, యక్షగాన పరిశోధనపై కాంచనపల్లి గోవర్ధన్‌రాజు ప్రసంగించారు. రచయిత్రి తిరునగరి దేవకీదేవి అధ్యక్షతన జరిగిన సదస్సులో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి సూర్యధనుంజయ్, విమర్శకులు శ్రీరంగాచార్య ప్రసంగించారు. రామరాజు కుటుంబ సభ్యులు రఘునారాయణరాజు, యాదవరాజు, ప్రతాప్‌రాజు, అనిల్‌కుమార్, ఆదిత్య, రుక్మిణి, డాక్టర్ భట్టు లక్ష్మీనారాయణ రాజు, డాక్టర్ రుద్రవరం సుధాకర్, రత్నశ్రీ, మహతికీర్తన, మధుకర్, దినకర్, అఖిల, కాంచనపల్లి రాజారాజు, హరికేసరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.